హాకీ క్రీడ పటిష్టతకు కృషి చేస్తా..

తెలంగాణ హాకీ అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్


హైదరాబాద్ హాకీ క్లబ్స్ కెప్టెన్లతో విజయ్‌కుమార్

హఫీజ్‌పేట్ : రాష్ట్రంలో హాకీ క్రీడ పటిష్టత కోసం కృషి చేస్తానని తెలంగాణ హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం చందానగర్‌లోని ఆయన నివాసంలో హైదరాబాద్ నగరానికి చెందిన పలు హకీక్లబ్‌ల కెప్టెన్లతో కలిసి హాకీ క్రీడ పటిష్టతతో పాటు పలు సదుపాయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ హాకీని దేశంలోనే ప్రథమ స్థానంలో తీసుకురావడం కోసం హాకీ క్రీడాకారులను తయారు చేస్తామన్నారు. జాతీయ హాకీ జట్టులో తెలంగాణ హాకీ క్రీడాకారుల ప్రాతినిధ్యం తదితర అవకాశాలపై చర్చించామన్నారు. చిన్నారులను హాకీ వైపు మళ్లించేలా ప్రతి పాఠశాలలో వ్యాయమా ఉపాధ్యాయులతో కలిసి ముందుకు సాగుతామన్నారు. జాతీయ హాకీ షెడ్యూల్ ప్రకారం టోర్నమెంట్ నిర్వహణకు రాష్ట్ర ప్రతినిధులతో కలిసి ముందుకు సాగుతున్నామన్నారు. గురునానక్ హాకీ క్లబ్ అధ్యక్షులు గురుబచన్ సింగ్, రంజిత్ సింగ్, జలపిర్ సింగ్, కోచ్ తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకటి నిర్మించారు వదిలేశారు !

- గచ్చిబౌలి డివిజన్‌కు రెండు మోడల్ మార్కెట్లు మంజూరు
- రెండో మార్కెట్ స్థల పరిశీలనకే పరిమితం
- ఆరేళ్ల క్రితం ప్రతిపాదనల్లో ఫలితం శూన్యం

రాయదుర్గం: ఉన్నత ఆశయంతో లక్షల రూపాయలు వెచ్చించినా.. ఫలితం శూన్యంగా కనిపిస్తోంది. గచ్చిబౌలి డివిజన్‌కు ఆరేళ్ల క్రితం రెండు మోడల్ మార్కెట్లు మంజూరయ్యాయి. కాగా ఈ రెండింటిలో ఒకటి టీఎన్‌జీకాలనీకి మంజూరు చేయగా.. స్థలాన్ని కేటాయించారు. రెండోది ఖాజాగూడలో నిర్మించాలని అనుకున్న స్థలం విషయంలో కొత్త సమస్యలు తలెత్తడంతో దీన్ని ప్రతిపాదలనకే పరిమితం చేశారు. దీంతో టీఎన్‌జీఓ కాలనీకి మంజూరైన మోడల్ మార్కెట్ కోసం భవనాన్ని నిర్మించారు. కానీ ఇందులో దుకాణాలు పెట్టేందుకు ఎవరూ.. ముందుకు రాకపోవడంతో నిర్మాణం చేసినా తాళాలు వేసి ఉంచాల్సిన పరిస్థితి నెలకొంది.

రూ.50 లక్షలతో మోడల్ మార్కెట్ నిర్మాణం..

- కొమిరిశెట్టిసాయిబాబా ప్రత్యేక చొరవతో రెండు మోడల్ మార్కెట్ల నిర్మాణం కోసం రూ.కోటి మంజూరు చేయించారు. టీఎన్‌జీఓకాలనీలో పదేళ్ల క్రితం రూ.50 లక్షలు వెచ్చించి చక్కటి భవనాన్ని నిర్మించారు.
- ఈ భవనంలో దుకాణాలు రెండంతస్తులతో నిర్మించారు. ఈ భవనంలోనే దుకాణాలు నిర్వహించేవారికి బాత్‌రూమ్, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. చుట్టూ ప్రహరీని కూడా నిర్మించారు.


టీఎన్‌జీఓకాలనీలో నిర్మించి తాళం వేసి ఉంచిన మోడల్ మార్కెట్ భవనం

- అనంతరం కాలనీకి నిర్మాణం చేసిన సమయంలో దూరంగా ఉండటంతో ఎవరూ.. దుకాణాలు అద్దెకు తీసుకురావడానికి ముందుకు రాలేదు. దీంతో అది కాస్తా తాళాలు వేసి ఉంచాల్సి వచ్చింది.
- ప్రస్తుతానికి చేరువలో ఇళ్ల సంఖ్య గణనీయంగా పెరిగినా.. కూడా దుకాణాల నిర్వహణకు ఎవరూ.. ముందుకు రాకపోవడంతో తాళాలు వేసి ఉంచాల్సి వచ్చింది.
- ప్రస్తుతం ప్రహరీ లోపల పిచ్చిమొక్కలు చెత్తాచెదారంతో నిండిపోయింది. ప్రస్తుతం పెద్ద ఎత్తున కాలనీ ఏర్పడినా దీన్ని ప్రారంభించేందుకు చర్యలు చేపట్టలేదు.

స్థల వివాదంతో వెనక్కి..

- ఖాజాగూడలో కేటాయించిన స్థలం విషయంలో స్థానికులు కొందరు వ్యతిరేకించడంతో దాన్ని విరమించి అనువైన చోటును పరిశీలించాలని నిర్ణయించారు. కానీ అనువైన స్థలం కేటాయించక పోవడంతో అది కాస్తా ప్రతిపాదనలకే పరిమితమైంది. కేటాయించిన రూ.50 లక్షల రూపాయలు మరుగున పడ్డాయని సమాచారం. ఇప్పట్లో మంజూరు అయ్యే పరిస్థితి కనిపించడం లేదని పలువురు వాపోతున్నారు.

ప్రతిపాదనలు..

- భవన నిర్మాణం చేసినా మోడల్ మార్కెట్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చే అవకాశం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.
- ఈ మోడల్ మార్కెట్ భవనాన్ని జీహెచ్ఎంసీ ద్వారా ఇతర అవసరాలకు వినియోగించేలా మార్పులు చేయాలని పలువురు సూచిస్తున్నారు.
- రూ.50 లక్షలను వెచ్చించి నిర్మించినందున కనీసం జీహెచ్ఎంసీకి అద్దె అన్నా వచ్చేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.
- మినీ రైతు బజారుగా మార్చి ప్రతి నిత్యం కూరగాయలు, ఆకుకూరలు, ఇతర వస్తువులు అందుబాటులో ఉంచేలా చేస్తే ఎంతో మేలు చేకూరే అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

కూరగాయల ధరలు



శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో.. టమాట రూ.25, పచ్చిమిర్చి రూ.50, బెండకాయ 50, కాకరకాయ 60, దొండకాయ రూ.40, దోసకాయ రూ.40, ఆలుగడ్డ 25, చామగడ్డ 60, కీర 30, బీర 60, వంకాయ 30, గోకరకాయ 60, బీన్స్ 50, బీట్‌రూట్ 40, క్యాప్సికమ్ 60, క్యాబేజీ 25, క్యారెట్ 50, చిక్కుడు 40, ఉల్లి రూ.25, ములక్కాయలు (1)రూ.10, క్యాలీఫ్లవర్ (1) రూ.20, సొరకాయ (కేజీ) రూ.20, అల్లం రూ.280, వెల్లుల్లి రూ.280గా ఉన్నాయి.

విద్యుత్ సమస్యలపై సైబర్‌సిటీ ఎస్ఈ ఆరా


హఫీజ్‌పేట్ డివిజన్ పరిధి ఆర్టీసీ కాలనీలో పర్యటిస్తున్న ఎస్ఈ వెంకన్న

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని చందానగర్ విద్యుత్ సెక్షన్‌లోని ఆర్టీసీ కాలనీలో ఆదివారం సైబర్‌సిటీ ఎస్ఈ వెంకన్న పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో విద్యుత్ సమస్యలపై ఆయన ఆరా తీశారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే తక్షణమే పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై అధికారులు వెంటనే పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గచ్చిబౌలి డీఈ గోపాలకృష్ణ, ఏడీఈ, ఏఈ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


రోడ్డు భద్రతపై గచ్చిబౌలి స్టేడియం వద్ద అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గచ్చిబౌలి: ట్రాఫిక్ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని రంగారెడ్డి జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి ప్రవీణ్‌రావు పేర్కొన్నారు. ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వద్ద డ్రైవింగ్ స్కూల్స్ కార్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిబంధనలు పాటించకపోవడంతోనే విలువైన ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించని వాహనదారులు ప్రమాదాల్లో తమ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. నిబంధనలు పాటిస్తేనే సురక్షితమైన ప్రయాణం చేయవచ్చన్నారు. అనంతరం కొండాపూర్ ఆర్టీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంవీఐలు విజయరావు, వాసు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లాకౌట్‌ను వ్యతిరేకిస్తూ కార్మికుల ధర్నా


కార్మికులతో మాట్లాడుతున్న రాజయ్య

జిన్నారం(పటాన్‌చెరు): తమకు ఎలాంటి పరిహారం చెల్లించకుండా యాజమాన్యం పరిశ్రమను లాకౌట్ విధించడాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు ఆదివారం పరిశ్రమ ఎదుట దర్నా చేపట్టారు. జిన్నారం మండలంలోని బొల్లారం పారిశ్రామిక వాడలోని మనాక్షియ పరిశ్రమ యాజమాన్యం లాకౌట్ విధించడంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం పరిశ్రమ నుంచి యంత్రాలను తరలిస్తుండటంతో కార్మికులు అడ్డుకున్నారు. తమకు న్యాయం చేసే వరకు యాజమాన్యం పరిశ్రమలోని యంత్రాలను తరలించొద్దని కార్మికులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య కార్మికులతో మాట్లాడారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామని రాజయ్య హెచ్చరించారు.

విజయనగర్‌కాలనీ సమస్యలను పరిష్కరిస్తా


శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి సమస్యలను వివరిస్తున్న విజయనగర్ కాలనీవాసులు

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

భాగ్యనగర్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్‌కాలనీలోని పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై కాలనీవాసులు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆదివారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. త్వరలో రోడ్ల పనులు చేపడతామన్నారు. త్వరలో కాలనీలో పర్యటించి శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. అదే విధంగా కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపేట వేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

గద్దర్ విగ్రహ ఏర్పాటుకు హెచ్‌సీయూ బీఎస్‌ఎఫ్ మద్దతు

రాయదుర్గం: తెల్లాపూర్‌లోని కూడలిలో ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటుకు హెచ్‌సీయూలోని బహుజన్ స్టూడెంట్స్ ఫ్రంట్ (బీఎస్ఎఫ్) సంపూర్ణ మద్దతు ఇస్తుందని యూనియన్ ప్రతినిధుల బృందం ప్రకటించారు. తెల్లాపూర్ కూడలిలో తెల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరి భరత్ చేపట్టిన ఆమరణ దీక్షకు కూడా మా మద్దతు ఉంటుందని వారు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని, ఇలాంటి విగ్రహాలను పెట్టి వారిని గౌరవించుకోవడం అవసరమని, ఈ విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. గద్దర్ స్మృతివనం ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తెల్లాపూర్‌లో చేసే ఉద్యమానికి నిరంతరం బీఎస్ఎఫ్ పూర్తి మద్దతును ఇస్తుందని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ బీఎస్ఎఫ్ నాయకులు పరుశురామ్, ప్రసన్న, విమల, అంజి, అనీల్, శంకర్, జగదీష్, శ్రావణి, చందు పాల్గొన్నారు.

ముగిసిన త్యాగరాజ ఆరాధన సంకీర్తనోత్సవాలు


శిల్పారామంలో ఆరాధనోత్సవాల్లో ఉరేగింపు, ఆకట్టుకున్న సంకీర్తన కచేరీ

మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న హైదరాబాద్ త్యాగరాజ ఆరాధన మ్యూజిక్ ఫెస్టివల్ ఆదివారంతో ముగిసింది. జంటనగరాల్లోని కర్ణాటక సంగీత కళాకారులు గళార్చనతో కార్యక్రమాన్ని నిర్వహించారు. 500 మందికి పైగా సంగీత విద్వాంసులు కలిసి త్యాగరాజస్వామి రచించిన ఘన రాగ పంచరత్న కృతులను, గాత్రం, వేణువు, వీణ, వయోలిన్, మృదంగం, ఘటం, మోర్సింగ్ వంటి వాయిద్యాల సహకారంతో కీర్తిస్తూ.. సందర్శకులను రంజింపజేశారు. సంస్కృతి ఫౌండేషన్ సభ్యులు ప్రముఖ సంగీత విద్వాంసులు కళారత్న విద్వాన్



మోదుమూడి సుధాకర్‌కి గురు సత్కారం చేసి, పలువురు కళాకారులను సత్కరించారు. సందర్శకులు, విద్వాంసులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



శేరిలింగంపల్లి: సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.1.50 లక్షల మంజూరు పత్రాలను కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. శేరిలింగంపల్లి డివిజన్‌కు చెందిన శ్రవణ్‌చారి వైద్యం కోసం జగదీశ్వర్‌ను కలిసి పరిస్థితిని వివరించగా.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారికి అవసమైన ప్రక్రియను పూర్తి చేసి లెటర్‌ను అందజేశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

పటాన్‌చెరు టౌన్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. ప్రస్తుత ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి బదిలీపై పటాన్‌చెరు సీఐగా వెళ్లారు. సంగారెడ్డి డీటీసీలో సీఐగా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.


జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జాతరలతో భక్తిభావం

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందిస్తాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెలలో నిర్వహించిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణం, జాతర మహోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ జాతరను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్‌పూర్ జెడ్పీటీసీ సభ్యుడు సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, సుచరిత కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐలాపూర్ మల్లన్న జాతరలో

పటాన్ చెరు: అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, సర్పంచ్ మల్లేశ్, సీనియర్ నాయకులు పట్నం రాజు, మాణిక్ యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్ స్కిల్స్ ట్రైనింగ్ తరగతులను సద్వినియోగం చేసుకోండి

మియాపూర్: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని శ్రీరామకృష్ణ వివేకానంద సేవా సమితి మియాపూర్ ఆధ్వర్యంలో ఇంగ్లిష్ స్కిల్స్ ట్రైనింగ్ (ఆంగ్లభాష కౌశల శిక్షణ) తరగతులను నిర్వహిస్తున్నట్లు సేవా సమితి సభ్యులు డాక్టర్ కనగలూరు చంద్రశేఖరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. మియాపూర్‌లోని ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ రాధా మాధవ్ అపార్టుమెంట్ జంక్షన్ సమీపంలో ప్లాట్ నంబర్ 166 సేవా సమితి కార్యాలయంలో ప్రతి ఆదివారం ఆంగ్ల భాష శిక్షణ తరగతులను నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కరాటేలో సత్తాచాటిన విద్యార్థులు


కరాటేలో ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించిన నియుధ లీమార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

మూసాపేట: షాపూర్‌నగర్‌లో ఆదివారం జరిగిన కరాటే చాంపియన్‌షిప్‌లో భరత్‌నగర్‌కు చెందిన కరాటే విద్యార్థులు 7 గోల్డ్ మెడల్స్ సాధించారు. భరత్‌నగర్ కాలనీలోని నియుధ లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో 17 మంది 3వ నేషనల్ లెవెల్ కరాటే కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్నారు. వీరిలో 7 మందికి గోల్డ్ మెడల్స్, 6 సిల్వర్ మెడల్స్, 4 కాంస్య మెడల్స్ సాధించారని కోచ్ సంతోష్ కుమార్ తెలిపారు. తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చేశారని ఆయన అన్నారు.

'ఏ సమస్యలు ఉన్నా నా దృష్టికి తేవాలి'


బాలానగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కూకట్‌పల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు బండి రమేష్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆదివారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ల వారీగా కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సభ్యులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాలనీవాసులు ఎవరూ కూడా ఇబ్బంది పడకుండా వారి సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించే మార్గం చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమవుతూ వారికున్న సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని బండి రమేష్ పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హఫీజ్‌పేట్ : చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మలను తొలగిస్తున్న కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ రాజేందర్ పేర్కొన్నారు.

- ఇందిరారెడ్డి ఆల్విన్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, సప్తగిరి కాలనీ, బీహెచ్‌ఈఎల్ హెచ్‌ఐజీ, మంజీరా పైప్‌లైన్ రోడ్డు, మైత్రినగర్ ఫేజ్ 1,2,3 ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.
- వైశాలీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు వైశాలీనగర్, ఉషోదయ ఎన్‌క్లేవ్, మంజీరా పైప్ లైన్ రోడ్డు, ఏపీఎన్‌జీఓ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ రాజేందర్ వివరించారు.

గచ్చిబౌలి: విద్యుత్ మరమ్మత్తుల కారణంగా సరఫరాను నిలిపేస్తున్నట్లు వైట్‌ఫీల్డ్స్ ఏఈ కిశోర్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిల్పాపార్క్‌లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

శేరిలింగంపల్లి: విద్యుత్ మరమ్మతుల కారణంగా నల్లగండ్ల హుడా కాలనీ, జవహర్ నవోదయ, అపర్ణ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను సోమవారం నిలిపివేయనున్నట్లు నల్లగండ్ల ఏఈ వెంకటనారాయణరెడ్డి తెలిపారు.

- 11 కేవీ జవహర్ నవోదయ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కంచ గచ్చిబౌలి, సాయిరాంనగర్, డైమండ్ హిల్స్, అబార్డ్ స్కూల్, రాంకీ వెనుక భాగంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.
- 11కేవీ అపర్ణ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అపర్ణ అపార్ట్‌మెంట్స్, నల్లగండ్ల విలేజ్, నల్లగండ్ల సర్కిల్‌లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తామని తెలిపారు.
- 11 కేవీ నల్లగండ్ల హుడాకాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నల్లగండ్ల హుడా వాటర్ ట్యాంక్ ఏరియా, నల్లగండ్ల హుడా కాలనీ, రత్నదీప్ సూపర్ మార్కెట్ వెనుక భాగంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

మియాపూర్: మయూరినగర్, కేంద్రీయ విహార్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ హరీష్‌సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మయూరినగర్ ఎస్‌బీఐ బ్యాంక్‌లైన్, ఓల్డేజ్ హోమ్ ప్రాంతాలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రీయ విహార్, మయూరినగర్ పార్క్ ఎస్‌బీఐ లైన్, కోలంబస్ స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మదీనాగూడ సబ్‌స్టేషన్ పరిధిలో...

మదీనాగూడ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు లోటస్ కాలనీ ఫీడర్ పరిధిలోని మియాపూర్ మెయిన్‌రోడ్డు, జేపీనగర్, లోటస్ కాలనీ, నాగార్జున ఎన్‌క్లేవ్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 గంటల వరకు అల్లూరి సీతారామారాజు విగ్రహం ఫీడర్ పరిధిలోని మియాపూర్, రాధామాధవ అపార్ట్‌మెంట్స్, ఆర్‌వీ నిర్మాణ్ అపార్ట్‌మెంట్స్, లా – గార్డినియా అపార్ట్‌మెంట్, నీలమ గ్రీన్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ రాజ్‌కుమార్ పేర్కొన్నారు.

శేరిలింగంపల్లి: చందానగర్, శాంతినగర్ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు తారానగర్ ఏఈ సుమన్ తెలిపారు.

- 11 కేవీ చందానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు చందానగర్ మెయిన్ రోడ్డు, వెంకటేశ్వర టెంపుల్ ఏరియా, చెన్నారెడ్డి ఆస్పత్రి, గీతా థియేటర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తామన్నారు.
- 11కేవీ శాంతి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శాంతినగర్, కడిమి ఆస్పత్రి, హుడా కేఫ్ ఏరియా, వెంకటాద్రినగర్, జీహెచ్ఎంసీ మీ సేవా లైన్, విద్యా నర్సింగ్‌హోమ్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

గచ్చిబౌలి: టెలికామ్‌నగర్, వాసవి, శ్రీరామ స్కూల్, కీస్టోన్ విద్యుత్ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా సరఫరాను సోమవారం నిలిపివేస్తున్నట్లు గచ్చిబౌలి ఏఈ పీవీబీ వేణుగోపాల్ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు టెలికామ్‌నగర్, శ్రీరామస్కూల్, ఎమరాల్డ్ గార్డెన్స్, వాసవి టవర్స్, సంధ్య ఎలైట్, హోండా షోరూమ్, కీస్టోన్ స్కూల్, 02 స్కైయిర్ అపార్ట్‌మెంట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన వివరించారు.

- టీఎన్‌జీఓ, గోల్ఫ్‌వ్యూ, ఐటీ చర్చ్ విద్యుత్ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు టీఎన్‌జీఓ రంగారెడ్డి కాలనీ, ఎమ్మార్ ప్రాపర్టీస్, టీఎస్‌ఐఐసీ, నానక్‌రాంగూడ, సుమధుర అపార్ట్‌మెంట్స్, గోల్ఫ్‌వ్యూ అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు అందజేత


వృద్ధాశ్రమానికి నిత్యావసరాలను అందజేస్తున్న సైబేజ్ కంపెనీ ఉద్యోగులు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీలోని 9వ ఫేజ్‌లోని సహృదయ వృద్ధాశ్రమానికి గచ్చిబౌలిలోని సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఆదివారం సైబేజ్ ఆశ ప్రోగ్రాం ద్వారా ఒక నెలకు కావాల్సిన నిత్యావసరాలు అందజేసినట్లు సైబేజ్ కంపెనీ సీనియర్ సీఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ అనపురపు సురేష్ తెలిపారు. సహృదయ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు హకీం మాట్లాడుతూ.. నిత్యావసర సరుకులు అడిగిన వెంటనే అందించినందుకు సైబేజ్ కంపెనీ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సైబేజ్ కంపెనీ సురేష్ మాట్లాడుతూ సైబేజ్ కంపెనీ ఇలా అనాథ ఆశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు చేయూత ఇవ్వటంలో ఎప్పుడు ముందుంటుందన్నారు. భవిష్యత్‌లో కూడా ఆశ్రమానికి కావాల్సిన సదుపాయాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా వృద్ధులతో మాట్లాడి వారి యోగాక్షేమాలు తెలుసుకున్నారు. వారంతంలో వృద్ధులతో కొంత సమయం గడపటం ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సైబేజ్ కంపెనీ ఉద్యోగులు సింధు, గైతమి, గోపీకృష్ణ, వెంకటేష్, కార్తిక్, హరీష్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌గౌడ్

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్, అడ్డగుట్ట కాలనీ అసోసియేషన్ సభ్యులతో కాలనీలో ఉన్న పార్కులు, మౌలిక వసతుల అభివృద్ధిపై ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్‌గౌడ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడితే పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు ఎవరైనా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆదిత్యనగర్, అడ్డగుట్టకాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ట్రాఫిక్ వల్ల ఎదురౌతున్న ఇబ్బందులు, కమ్యూనిటీహాల్ నిర్మాణం, అంబీర్ చెరువు, ప్రభుత్వ భూములు, కాలనీలో ఉన్న పార్కు స్థలాలు కబ్జాకు గురైన విషయాలను కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

- ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ... సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నేడు మనం చేసే పనులు భవిష్యత్ తరాలకు మేలు జరిగేలా ఉండాలన్నారు. తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రెడ్డి, భారత్, భగవాన్ నాయుడు, ఎస్.వి. రావు, సాయి రాజు, లక్ష్మణ్ రావు, వాసు, తదితరులు పాల్గొన్నారు.